కనుమరుగవుతున్న గెడ్డవాగులు

భూస్థాపితమవుతున్న భూస్మాన్ గెడ్డ ఫిర్యాదులున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం పెదముసిడివాడ రెవెన్యూలో గెడ్డవాగులు కనుమరుగవుతున్నాయి. ఖాళీగా కనిస్తే అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. చదును చేసి ప్లాట్లుగా మార్చేస్తున్నారు. లక్షల్లో అమాయకులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. చాలా వరకూ ఈ రెవెన్యూలోని గెడ్డవాగులను ఆక్రమించి అక్రమార్కులు విక్రయించారు. తాజాగా సర్వే నెంబర్ 379 గెడ్డవాగు(భూస్మాన్ గెడ్డ)పై అక్రమార్కుల కన్నుపడింది. ప్రధాన రహదారి సమీపాన ఉన్న ఈ గెడ్డను ఆక్రమించి మట్టితో కొంతమేర కప్పేసారు. రేపో మాపో చదును చేసి ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన రెవెన్యూ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదులు ఉన్నా చర్యలు తీసుకోవడంలో సిబ్బంది మీనమేషాలు లెక్కిస్తున్నారు. ముఖ్యంగా ఈ గెడ్డవాగు నుంచి వచ్చే వర్షపు నీరు ఎర్ర చెరువులో కలుస్తుంది.

ఇప్పటికే ఈ గెడ్డవాగు చాలా వరకు ఆక్రమణకు గురైంది. దీంతో వర్షాలు పడినప్పుడల్లా ఆ నీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గెడ్డవాగుల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదన్న సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కుల బారి నుంచి భూస్మాన్ గెడ్డను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

మణిపూర్ హింసాత్మక ఘటనలపై ప్రభుత్వాలు స్పందించాలి

అనకాపల్లి జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై ప్రభుత్వాలు, ప్రజా సంఘాలు, మానవతావాదులు తక్షణమే స్పందించి శాంతిని నెలకొల్పేలా చర్యలు చేపట్టాలని అనకాపల్లి జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆదివారం జిల్లాలో కశింకోట, మునగపాక, అచ్చుతాపురం, రాంబిల్లి ,పరవాడ, కోటపాడు, చోడవరం, తదితర మండలాలలో గల క్రైస్తవ సంఘాలతో కలిసి పట్టణంలోని శాంతి ర్యాలీని చేపట్టి నెహ్రూ చౌక్‌లో మానవహారంగా ఏర్పడి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ సిహెచ్.ప్రకాష్ మాట్లాడుతూ గత 90 రోజులుగా మణిపూర్ ప్రాంతంలో క్రైస్తవ సంఘాలు, క్రైస్తవులు, సామాన్యులపై జరుగుతున్న దాడులు అమానుషమన్నారు. ప్రపంచ శాంతికి చిహ్నంగా నిలిచే క్రైస్తవ్యంపై అల్లరి మూకల దాడులపై ప్రభుత్వాలు స్పందించి శాంతిని నెలకొల్పే ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు రెవరెండ్ ఎస్.క్రాంతి పాల్, అనకాపల్లి జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వినోద్ అబ్రహం, చైర్మన్ బి యోహాను, రెవరెండ్ కేపీడీఆర్ ప్రసాద్, రెవరెండ్ కే.సన్నీ జేమ్స్, ఉపాధ్యక్షుడు ఏ.శ్యాంబాబు, కార్యదర్శి రెవరెండ బి.ఏసురత్నం, ఉప కార్యదర్శి రెవరెండ్ ఏసుదాసు, కోశాధికారి రెవరెండ్ ఎం.రాజబాబు, ఉప కోశాధికారి రెవరెండ్ బి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - విశాఖ : ఈనెల 25న విద్యాసంస్థలు బంద్ జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మాజీ నాయకులు పడాల గోవింద్ అన్నారు. ఏఐవైఎఫ్ 15, 16వ వార్డుల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజులు దోపిడీని అరికట్టాలని, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం యథావిధిగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు ఎన్. మధు రెడ్డి, కార్యదర్శి డి.లక్ష్మణ్ రెడ్డి, 16వ అధ్యక్షులు కెల్లా రమణ, కార్యదర్శి రావి అశోక్, మధు, విప్లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఓటు భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఆదివారం ఉదయం విశాఖ తూర్పు శాసన సభా నియోజక వర్గంలో విశాలాక్షినగర్‌లో గల పోలింగ్ బూత్ నెంబరు 82, 83 పరిధిలో గల ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఓ డోరు టు డోరు సర్వేపై స్థానికంగా నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో చినగదిలి ఎంఆర్ఓ రమణయ్య, బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

విశాలాంధ్ర - భీమిలి: ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన దన్నాన గణపతి (24) వివాహిత ఈ నెల 20 నుండి కనిపించడం లేదని భర్త రాము పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం పెద్ద కాదా గ్రామానికి చెందిన దన్నాన రాముతో 2020న వివాహమైంది. ఈనెల 20న రెల్లి కులస్తులైన వారు మామిడి పండ్లు తీసుకొని ఆనందపురం మార్కెట్‌కి వచ్చారు. భార్యాభర్తలకు అభిప్రాయ బేధాలు వల్ల గొడవ జరిగింది. ఈ మేరకు గణపతి కన్నవారు ఊరైన వెంకటాపురానికి వచ్చింది. అయితే ఈనెల 20న వెంకటాపురంలో 4 గంటలకు బైటికి వెళ్లిన గణపతి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు సమీపంలోనూ, బంధువులు ఇంటి వద్దను వాకబు చేశారు. ఫలితం లేకపోవడంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ పైడ్రాజు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రంథాలయానికి ఆధ్యాత్మిక పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఒకప్పుడు గ్రామాల్లో రాత్రి వేళల్లో రామాలయాల వద్ద భజనలు, భక్తి గీతాలు ఆలపించేవారు. రాను రాను ప్రజల్లో ఆసక్తి సన్నగిల్లింది. ప్రతి ఇంట్లో టీవీలు తదితర వినోద సాధనాలు ఏర్పడటంతో వాటితో కాలక్షేపం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే కొందరు ఆధ్యాత్మిక చింతన కలిగిన వారు రామా లయాల్లో ఆధ్యాత్మిక గ్రంథాల యాల పేరిట రామాయణ మహాభారత గ్రంథాలు ఏర్పాటు చేయడం, వాటిని గ్రామస్తులచే చదివించడం జరుగుతుంది. ఈ మండలం పాచిలవాని పాలెంలో రామాలయానికి ఆర్వై అగ్రహారానికి చెందిన నేమాని వెంకటేశ్వర శర్మ దంపతులు ఆధ్యాత్మిక పుస్తకాలు అందించారు. భాగవతం, మహాభారతం, చైతన్య రామాయణం తదితర పుస్తకాలను తన సొంత నిధులతో కొనుగోలు చేసి గ్రామస్తులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీ బాబు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల శివ, వార్డు సభ్యులు చల్లా సురేష్, గండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ హాస్టల్స్ మురుగుకి శాశ్వత పరిష్కారం

వసతి గృహాలను సందర్శించిన వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వ విద్యాలయంలో వసతి గృహాల మురుగు సమ స్యకి శాశ్వత పరిష్కారం లభించింది. గతంలో ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్స్‌లో మురుగు నీరు బయటకు వెళ్లేందుకు సరైన మార్గం లేక ఇబ్బందులు పడేవారు. ఏయూలో వసతి గృహాలను పూర్తిగా ఆధునీకరిస్తున్న క్రమంలో వసతి గృహాల వద్ద మురుగునీరు, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్స్‌కి సంబంధించి మద్దిలపాలెం, ఇతర కొన్ని హాస్టల్స్ భవనాల మురుగు నీరును శివాజీ పాలెం వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానించారు. వర్సిటీ వసతి గృహాల మురుగు బయటకు పోయేందుకు యూజీడీ సౌకర్యం కల్పించడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సుందరపు ఆధ్వర్యంలో కష్టించి పనిచేద్దాం

విశాలాంధ్ర- యలమంచిలి: రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ నేతృత్వంలో జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్‌ని రానున్న ఎన్నికలలో గెలిపించాలనే ఆశయ సాధనతో యలమంచిలి పట్టణంలో ఇప్పటికే జనసేన బలపడిందన్న విషయానికి ఉదాహరణగా ఏ నోట విన్నా తాము ఈసారి జనసేననే గెలిపించుకుంటాం అనే మాట వినబడుతుంది. ఇదే ఉత్సాహంతో మున్సిపాలిటీలో అన్ని వార్డుల నుంచి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై ఉన్న అభిమానంతో పాటుగా యలమంచిలి నియోజకవర్గంలో ప్రతిపక్ష హోదాలో ఉంటూ ప్రజలకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్న సుందరపు విజయ్ కుమార్‌ని ఆదరించి గెలిపించేందుకు యువత సేవలు పార్టీకి ఎంతో అవసరమని, జనసైనికులంతా అంకితభావంతో కష్టపడి పనిచేయాలని ఆదివారం నిర్వహించిన బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో యలమంచిలి సమన్వయ కమిటీ సభ్యులు కొఠారు నరేష్ కోరారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ సత్యనారాయణ, జనసైనికులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని లేఅవుట్‌పై చర్యలేవి?

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పాల్మాన్‌పేట పంచాయతీలో ఎటువంటి అనుమతులు లేకుండా రెండున్నర ఎకరాల్లో లేఅవుట్ వేసినా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సముద్రతీర ప్రాంతమైన పాల్మాన్‌పేట గ్రామంలో తుఫాను షెల్టర్‌కు ఎదురుగా సుమారు 10నెలల క్రితం రెండున్నర ఎకరాల్లో లేవుట్ వేశారు. లేవుట్ వేసేందుకు పంచాయతీ, రెవెన్యూ, వీఎంఆర్‌డిఏ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అయితే లేవుట్ యజమానులు ఎటువంటి అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్‌లలో ప్లాట్లు అమ్మకాలు చేస్తున్నారు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి శివాజిని ప్రశ్నించగా అనుమతులు లేకుండా లేఅవుట్ వేస్తున్న సమాచారంతో సంబంధిత యజమానులకు 4నెలల క్రితం నోటీసులు జారీ చేసిన స్పందించలేదన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: క్రీడల్లో యువత రాణించాలని దానికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని బాక్సింగ్ క్లబ్ కోచ్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల బాక్సింగ్ పోటీలలో శ్రీహరిపురం ఉడాకాలని మైక్ టైసన్ బాక్సింగ్ క్లబ్‌కి చెందిన టీనా, ఆలేఖ్యలు మెడల్స్ సాధించారు. ఇరువురు వైజాగ్‌లో ఉన్న సాయి హాస్టల్‌కి ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

వచ్చే 24 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వచ్చే 24 గంటల్లో ఏపీలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది. దేశంలో రుతుపవన ద్రోణి స్థిరంగా, క్రియాశీలకంగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే ఉపరితల ఆవర్తనం మధ్యప్రదేశ్ వైపు కొనసాగుతుందని, సోమవారం వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకుని మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని తెలిపింది. దీని ప్రభావం కారణంగా 24 గంటల్లో అదే ప్రదేశంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోనూ, యానాంలోనూ తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశందని తెలిపింది. ముఖ్యంగా, ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో 25, 26 తేదీల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. మరోవైపు, తెలంగాణ రాష్ట్రానికి కూడా వాతావరణ శాఖ హెచ్చరిక జారీచేసింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ ఒడిశా - ఉత్తర ఆంధ్రా దగ్గరలోని వాయవ్య బంగాళాఖాతం పరిసరాల్లో 24వ తేదీన ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు గంటకు 40 నుండి 50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.

ఏయూలో అంతర్జాతీయ ధ్యాన, జ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాబోధి సొసైటీ, మేకపాటి గౌతం రెడ్డి ఇంటర్నేషనల్ ధ్యాన, జ్ఞానక్షేత్రం (ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్ అండ్ ధమ్మ) నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సమక్షంలో నిర్మాణానికి సంబంధించి హనీ గ్రూప్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఒప్పంద పత్రాలపై మహాబోధి సొసైటీ తరపున ఆర్. విజయ్ కుమార్, హనీ గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ ఎం.ఓబుల్ రెడ్డిలు సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఆంత్రపాలజీ విభాగ ఆచార్యులు పి.డి.సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లాంఛనంగా భవన నిర్మాణం, ఆధునీకరణ పనులను ప్రారంభించారు. మహాబోధి సొసైటీ సూచించిన విధంగా నిర్మాణం పూర్తిచేసి ఏయూకు అందిస్తారు. భవన నిర్మాణానికి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి రూ 1.4 కోట్లు విరాళంగా అందిస్తున్నారు. అదే విధంగా ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి అదనంగా మరొక రూ 60 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో మేకపాటి రాజమోహన రెడ్డి ఆర్థిక సహాయంతో ఈ కేంద్రం నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి రానుంది. వర్సిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ మందిరం వెనక భాగంలో ధ్యాన, జ్ఞాన కేంద్రం నిర్మిస్తున్న ప్రాంగణంలో భూమిపూజ చేసి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు.

పంచ గ్రామాల బాధితుల తలరాతలు మారేనా...?

విశాలాంధ్ర - సింహాచలం: పంచగ్రామాల భూ సమస్యపై ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజక వర్గం కార్యదర్శి పాశర్ల ప్రసాద్, నాయకులు సతివాడ శంకరరావు అన్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ప్రభుత్వం నుండి సింహాచలం దేవస్థానంకు చెందిన భూములపై ఓ అధికారిక ప్రకటన వెలువడనుందని అన్నారు. ప్రభుత్వం భూ బకాసురులను కాపాడుతుందన్నారు. దేవస్థానం అధికారులు కొంతమంది భూ బకాసురుల భూములకు శిస్తు కడుతున్నా వాటిపై హక్కు మాత్రం వారికి లేదన్నారు. ఇల్లు రిపేరు చేయించుకోవాలన్నా, బోరు వేయించుకోవాలన్నా అడ్డుకునే అధికారులు ఒక వైపు మంచినీటి కుళాయి కనెక్షన్ తీసుకుందామన్నా, ఇళ్లు కట్టుకుందామన్నా పర్మిషన్ ఇవ్వని అధికారులు మరోవైపు ఎన్నికలు వచ్చినప్పుడల్లా భూ సమస్య పరిష్కరిస్తామని నాయకులు చెప్పే మాటలు నమ్మి ఓట్లు వేస్తున్న ఆ పేద ప్రజలకు చివరికి నిరాశే ఎదురవుతోందన్నారు. పంచగ్రామల భూ సమస్యపై 1995లో పెందుర్తి శాసన సభ్యుడు (సీపీఎం) మానం ఆంజనేయులు అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించారని, రెండున్నర దశాబ్దాలకు పైగా అనేక మలుపులు తిరుగుతూ.. ముందుకు సాగుతూనే ఉందన్నారు. సమస్య ప్రస్తావనకు వచ్చేటప్పుడల్లా న్యాయస్థానం పేరుచెప్పి పాడిన పాటే పాడుతున్నారని అన్నారు. దేవస్థానం గుర్తించిన సుమారు 12 వేల 150 నిర్మాణాలకు సంబంధించిన అంశాన్ని పరిష్కరించడం కోసం గత ప్రభుత్వ హయాంలోనే ఒక నిర్ణయానికి వచ్చి కోర్టు అనుమతి కోరుతూ అఫిడవిట్ దాఖలు చేశారని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక అఫిడవిట్‌లో చిన్న సవరణ తప్పా కొత్తగా చేసిందేమీ లేకపోయినా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. మరోవైపు విజయనగరం రాజులు ఆ భూములను దేవస్థానానికి దానం చేశారని సింహాచలం అధికారులు చెప్పడంతో ఇక్కడి వాళ్ల పరిస్థితి అయోమయంలో పడిందన్నారు.

ముతా కాలువలో పూడికలు తీసి సాగునీరు అందించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: తాండవనదికి అనుసంధానంగా ఉన్న ముతా కాలువలో పూడికలు తీసి, జంగిల్ క్లియరెన్సు చేసి పంట భూములకు సాగు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా మండలంలోని శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 14 గ్రామాల్లో సుమారు 5వేల ఎకరాలకు సాగు నీరు అందించే ముతాకాలువలో గత రెండేళ్లుగా పూడికలు తీయకపోవడం వలన పంట భూములకు సాగునీరు అందడం లేదన్నారు. సాగునీరు అందక పంటలు ఎండుతున్నాయని తెలిపారు. పూడికలు తీయించాలని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే, ఎంపి స్పందించి ముతా కాలువలో పూడిక తీసేందుకు నిధులు మంజూరు చేసి సాగునీరు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మోకిన రాజబాబు, ముప్పిన శ్రీను, పెరుమాళ్ల శివ, గోవిందరాజులు, తోట వీరబాబు, ముప్పిన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయమా...?? పార్టీ కార్యాలయమా...?

విశాలాంధ్ర - ఆనందపురం: ఎక్కడైనా అభివృద్ధి అంటే ఇరు పార్టీల మధ్య పోటీతత్వం ఉంటుంది కానీ ఇక్కడ అలా కాదు వీళ్ళ రూటే సెపరేటూ.. వివరాల్లోకెళ్తే ఆనందపురం మండలం శొంఠ్యము గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రభుత్వ గ్రామ సచివాలయం చుట్టూ ఫ్లెక్సీలతో నింపేశారు. అసలు ప్రభుత్వ కార్యాలయాలకు రాజకీయ ఫ్లెక్సీలు పెట్టడం ఇక్కడ ఆశ్చర్యకరంగా ఉంది. అభివృద్ధిలో పోటీ పడరు గాని ఫ్లెక్సీలు విషయంలో ఇరువురికి ముందుచూపు అయితే పుష్కలంగా కనిపిస్తుందని వాదనైతే బలంగా వినిపిస్తుంది. అసలు సచివాలయంలో పార్టీల ఫ్లెక్సీలు పెట్టడం విరుద్ధం. అటువంటిది ఏకంగా రాజకీయ ఫ్లెక్సీలతో సచివాలయాన్ని ఏకంగా కప్పేశారు. ఈ విషయంలో స్థానిక ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కానీ ఫ్లెక్సీలు విషయంలో ఇరు పార్టీలు వారు వెనకడుగు వేయడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ప్రభుత్వ, సచివాలయంపై ఉన్న ఫ్లెక్సీలను తొలగిస్తారని ప్రజలు ఆశా వ్యక్తం చేస్తున్నారు.

కాపు కళ్యాణ మండపానికి కేఎన్ఆర్ విరాళం

విశాలాంధ్ర - గాజువాక సిటీ: గాజువాక పాతకర్నవానిపాలెంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ కృష్ణదేవరాయ ఏసి కళ్యాణ మండపానికి బీజేపీ గాజువాక కన్వీనర్, కేటీబి సంఘం ఉపాధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు నివాసంలో కాపు సంఘం అడ్‌హక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్నకు లక్ష రూపాయలు విరాళం అందజేసారు. ఈ సందర్భంగా అమ్మన్న మాట్లాడుతూ కాపు సంఘంకి విశేష సేవలు అందిస్తున్న నరసింగరావుని సంఘం తరఫున అభినందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కేటీబీ సంఘం ప్రదాన కార్యదర్శి తాటికొండ జగదీష్, నాయకులు గంధం వెంకట్రావు, ఇందల ఈశ్వరరావు, సలాది వెంకటరమణ, జిలకర్ర కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాంట్ ప్రైవేటీకరణతో రాష్ట్ర ప్రగతికే నష్టం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: రాష్ట్ర ప్రగతి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణతో నష్టపోయేది ఒక్క కార్మిక వర్గమే కాదని, రాష్ట్ర ప్రగతి అని ఉక్కు పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 892 రోజులకు చేరుకుంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాటాలు చేయాలన్నారు. ఉక్కు కార్మికులకు విశ్రాంత ఎస్పీఐ అధికారి మన్యం బాబురావు విచ్చేసి మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో డి.ఆదినారాయణ, కెఎస్ఎన్.రావు, వరసాల శ్రీనివాసరావు, కారు రమణ, పివి. రమణమూర్తి, నగేష్, ఎంఎస్ఆర్.ప్రసాద్, కోవిరి అవతారం, గంగవరం గోపి, నాగిరెడ్డి, బైరెడ్డి, రమణ, బి.కృష్ణ, అప్పారావు, సతయ్య, యల్లాజీ పాల్గొన్నారు.

ఓటర్ సర్వే పక్కాగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో బూత్ లెవెల్ అధికారులు నెల రోజులపాటు ఓటర్లు సవరణ సర్వే చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, ఎన్నికల జిల్లా రిటర్నింగ్ అధికారి సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ హాలులో రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం మండలాలకు సంబంధించిన ఎన్నికల బూత్ స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 21వ తేదీ వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఇంటింటికి వెళ్లి బూత్ స్థాయి అధికారులు సర్వే చేయాలన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా కేంద్రాన్ని సందర్శన

విశాలాంధ్ర - వి.మాడుగుల: శ్రీ సత్యసాయి సేవా సంస్థల అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.కృష్ణంరాజు ఆదివారం మాడుగుల సత్యసాయి సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఈయనతో పాటు ఆధ్యాత్మిక సేవాదళ్ కన్వీనర్ అప్పల నాయుడు, ఉపాధి అభివృద్ధి కన్వీనర్ రాజశేఖర్‌తో కలిసి సమితిలో జరుగుతున్న కార్యక్రమాల గురించి సమీక్షించారు. మాడుగుల మండలం సత్యసాయి సేవా సంస్థల ఇన్‌చార్జ్‌గా మాడుగుల సేవా కేంద్రం ప్రతినిధి పి.బలరాంని నియమించారు. ఈ మేరకు జిల్లా సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు కృష్ణంరాజు నియామక ఉత్తర్వులను అందజేశారు.

కారు బైకు ఢీ ప్రమాదంలో బయటపడ్డ గంజాయి

విశాలాంధ్ర - అనంతగిరి: ఏజెన్సీ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతంలో గుట్టు చప్పుడుగా గంజాయి తరలిస్తున్న ముఠా గుట్టురట్టు అయింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఘాట్ రోడ్లో అనంతగిరి పోలీస్ స్టేషన్ సమీపం వైఎస్ఆర్ విగ్రహం మలుపు వద్ద ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఎదురు వచ్చిన కారు బైక్ ఢీకొట్టిన ఘటనలో గంజాయి ప్యాకెట్లు కారు నుండి రోడ్డుపై పడ్డాయి. అరకు ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు వెళ్తున్న ఉత్తర ప్రాంతానికి చెందిన కారు ఎస్.కోట నుండి అరకు వెళ్తున్న బైక్ మలుపు సమీపంలో ఢీకొన్న ఘటనలో కారు ముందు భాగంలో గం జాయి ప్యాకెట్లు భద్రపరిచి ఉండడంతో రెండు వాహనాలు ఢీకొన్న సమయంలో రోడ్డుపైకి గంజాయి ప్యాకెట్లు బయట పడ్డాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

నిర్దేశించిన గడువులోగా మ్యూజియం భవన నిర్మాణాలు పూర్తి చేయండి

గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే

విశాలాంధ్ర - చింతపల్లి: గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం భవన నిర్మాణాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి ఆంధ్ర కాశ్మీర్‌గా పేరుందిన పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి గ్రామాల మధ్య రూ. 35 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం పనులను పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంపి థియేటర్ స్లాబ్‌ను ఈ నెలాఖరులోగా, రెస్టారెంట్, గ్రౌండ్ ఫ్లోర్ స్లాబులను ఆగస్టు 15 నాటికి, మొదటి అంతస్తు స్లాబులను ఆగస్టు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యూజియం బ్లాకు గోడల నిర్మాణం పనులు ఈ నెలాఖరుకి ప్రారంభించాలని సూచించారు. 20 మంది స్కిల్డ్ లేబర్‌ని, 80 మంది అన్ స్కిల్డ్ లేబర్‌ని నియమించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చింతపల్లి లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాల మెనూను, పరిశీలించడంతో పాటు, విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.. రూ 70 లక్షలు ఎస్సీ మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు రూ. ఒక కోటి 40 లక్షలతో నిర్మిస్తున్న కాఫీ గిడ్డంగి పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యాన

వన శాఖ విభాగం ఆధ్వర్యంలో గిరి రైతులకు పసుపు బ్రాయిలర్లు, పవర్ వీడర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ట్రైగర్ ఎండి ఈ.ఈ రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ ఎస్.శ్రీనివాస్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు, వివిఎస్ ప్రభాకర్‌రావు, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్‌ఎం రాజు, డీఈ చాణిక్య, ఏఈ రఘు, ఏటీడబ్ల్యూఓ బలిరెడ్డి జయ నాగలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి కేటాయించిన స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని రాజగోపాల పురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన స్థలంలో అధికారులు ఎట్టకేలకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గ్రామంలో సర్వే నెంబరు 16/3లో 5సెంట్లు భూమిని అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణం కోసం కేటాయిస్తూ గతంలోనే పంచాయతీ తీర్మానం చేసింది. అయితే అంగనవాడీ భవనం నిర్మాణం ఆలస్యం జరగడంతో భూమిని గ్రామంలోని ఒకరు ఆక్రమించుకొని నిర్మాణాలు ప్రారంభించారు. ఈవిషయమై గ్రామానికి చెందిన గుజ్జు గోవిందరెడ్డి, నీలాపు వరప్రసాదరెడ్డి, నీలాపు గురయ్యరెడ్డి, నీలాపు రమణారెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్, ఐసిడిఎస్ పీఓలకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణపై విశాలాంధ్ర దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఆక్రమణ జరిగిన విషయాన్ని స్థానిక నాయకులు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావుకు తెలియజేయడంతో

ఆయన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు స్థలం ఆక్రమణ గురవుతున్నట్లు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అంగనవాడీకి కేటాయించిన స్థలంలో వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించడంతో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారు.

గంగవరం ఆధాని పోర్ట్ కార్మికులకు 20 వేల రూపాయలు ఆర్థికసాయం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: గాజువాక నియోజకవర్గం 64వ వార్డ్ జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి (జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్) గంగవరం పోర్ట్ యాజమాన్యం అదాని గ్రూపు వారి వైఖరిని నిరసిస్తూ గంగవరం పోర్టు నిర్వాసిత ఉద్యోగులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేశారు. తమకు దక్కవలసిన న్యాయ డిమాండ్లను పరిష్కారం చేయాలని పెదగంట్యాడ గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. వేతనాల సవరణలు చేపట్టాలని, అకారణంగా తొలగించిన ఉద్యోగుల్ని వెంటనే తిరిగి తీసుకోవాలని, 29 మంది ఉద్యోగులపై పెట్టిన షరతులను వెంటనే ఉపసహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దల్లి గోవింద రెడ్డి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ముగి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మణిపూర్ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి

ప్రజా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ : మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై అత్యాచార ఘటనలను నగరంలోని ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండిస్తూ జ్ఞానాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు), భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐయఫ్ టి యు), మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం (ఎంఎన్ఎస్ ఎస్), అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. గత మూడు నెలలుగా మణిపూర్‌లో లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యాకాండ కొనసాగుతు న్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ పట్టించుకోని జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న సంపదని, వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రజల మధ్య విద్వేషాలను ఆర్ఎస్ఎస్, బిజెపిలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఆ ప్రాతిపదికనే హింసను ప్రేరేపిస్తున్నాయని అన్నారు. ప్రజల మధ్య ఉన్న సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీస్తున్నాయని సంఘాల ఆరోపించాయి. ఈ

సందర్భంగా ఐయఫ్ టి యు జాతీయ కమిటీ సభ్యుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు స్వయంగా విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ లో ఆదివాసీ మహిళలకు పూర్తిగా రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి విద్వేష రాజకీయాలను తిరస్కరించాలని ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె నిర్మల, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఇందిర, ఎం ఎం ఎస్ ఎస్ కన్వీనర్ లక్ష్మి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - జీకే వీధి: వ్యవసాయ యంత్ర పరికరాలను గిరి రైతులు సద్వినియోగం చేసుకుని ఉత్పత్తులను నాణ్యమైన రీతిలో తయారు చేసి విక్రయించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే అన్నారు. ఆదివారం మన్య ప్రాంతంలో పర్యటించిన ఆయన పాడేరు ఐటీడీయే ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, ఇతర శాఖల ముఖ్య అధికారులతో కలిసి 107 మంది గిరి రైతులకు సుమారు కోటి రూపాయల విలువ చేసే వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను ఉద్యానవన శాఖ ద్వారా అధికారులతో కలిసి ఆయన రైతులకు అందజేశారు. మన్య ప్రాంతంలో గిరి రైతులు సాగు చేసే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మైదాన ప్రాంతాలలో విపరీతమైన గిరాకీ ఉందన్నారు.

యంత్ర పరికరాలను ఉపయోగించడం వలన నాణ్యతా ప్రమాణాలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. తదనుగుణంగా ఆశించిన గిట్టుబాటు ధరలు వచ్చే అవకాశం లేకపోలేదన్నారు. యంత్ర పరికరాలను ఉపయోగించి ఉత్పత్తులను నాణ్యమైనవిగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉందని ఆయన సూచించారు. పవర్ వీడర్, పసుపు ఉడికించే యంత్రాలను ఈ సందర్భంగా గిరి రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఉద్యోగులు, గిరి రైతులు పాల్గొన్నారు

విబ్జా ఆవిర్భావం..: అధ్యక్షునిగా బులుసు సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో విశాఖపట్నం బ్రాహ్మణ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (విబ్జా) ఆవిర్భవించింది. నగరంలో పాత్రికేయ వృత్తిలో ఉన్న బ్రాహ్మణ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటైన ఈ నూతన సంఘానికి తొలి అధ్యక్షులుగా వార్తా వళి తెలుగుదినపత్రిక సంపాదకులు బులుసు సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని ఆదివారం ఏర్పాటైన సంఘ విస్తృత స్థాయి సభ్యుల సమావేశంలో ఏకగ్రీవంగా తొలి కార్యవర్గం ఎన్నికయ్యింది. విబ్జా గౌరవ అధ్యక్షులు గా విశాఖ సమాచారం దినపత్రిక సంపాదకులు సూరంపూడి వీరభద్రరావు, బేన్యూస్ ఆంగ్ల దినపత్రిక సంపాదకులు రామచంద్రరావు, గౌరవ సలహాదారులుగా సీనియర్ పాత్రికేయులు కేసనపల్లి కోటేశ్వర రావు, వేదుల నరసింహమూర్తి, కేబీజీ శ్రీనివాస్ వ్యవహరించనున్నట్లు కమిటి తెలిపింది. సీనియర్‌ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో విబ్జా ప్రధాన కార్యదర్శిగా సీనియర్ పాత్రికేయులు ఎన్.ఎస్.మణి శర్మ, కోశాధికారిగా గ్రేటర్ న్యూస్ తెలుగు దినపత్రిక సంపాదకులు ఎస్.ఎస్.ఆర్.కె.బాపూరావు (శ్రీనివాస రావు నిట్టల), ఉపాధ్యక్షులుగా ఆంధ్రప్రభ ఎడిషన్ ఇన్‌చార్జ్ మవుడూరి ఉదయ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు పెద్దాడ ప్రసాదరావు, సాక్షి రిపోర్టర్ పోతుకూచి పద్మజ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డీఎస్ఎస్ సంపాదకులు సి. హెచ్. సాయి రామ్, సహాయ కార్యదర్శులుగా సాక్షి రిపోర్టర్ వి.శ్రీనివాస రావు,స్మార్ట్ సిటీ న్యూస్ ఎడిటర్ టి.వి.ఎన్.ప్రసాద్, ఉదయజ్యోతి ఎడిటర్ వంగూరి గణేష్, ఏరియా కోఆర్డినేటర్‌లుగా పెందుర్తి నుండి చాన్విక జ్యోతి ఎడిటర్ ఉదయ్ కుమర్, వినియోగ సమాచారం ఎడిటర్ రామకృష్ణ, విశాఖ నగరం నుండి విశ్వచిత్ర కళ ఎడిటర్ మెహన్, స్టూడెంట్ పవర్ ఎడిటర్ భగవాన్, న్యూస్ ప్రెజెంటేటర్ కె.కృష్ణ వేణి, భీమిలి నుండి గ్రేటర్ న్యూస్ రిపోర్టర్ ఎం.సూర్యశ్రీనివాస్, మధురవాడ నుండి సాక్షి ఉప సంపాదకులు రాజేశ్వర రావు, సింహాచలం నుండి ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మురళీకృష్ణ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని కమిటి తెలిపింది.

ఘనంగా అహరోనిక జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మనవరాలు బొల్లవరపు అహరోనిక పుట్టినరోజు వేడుకలు రైల్వే న్యూ కాలనీ లోని హెటల్ సింక గ్రాండ్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాథ్ హాజరయ్యారు. ముందుగా పాస్టర్ జాన్ పీటర్ దైవ సందేశం తో ప్రేయర్ మీటింగ్ ప్రారంభించబడింది. అనంతరం బొల్లవరపు ప్రభు ఆశాలతల కుమార్తె బొల్లవరపు అహరోనిక తో ముఖ్య అతిథులు కేకును కట్ చేయించి తమ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైసీపీ నాయకులు కేకే రాజు, పసుపులేటి బాలరాజు, విజయ్ కుమార్, కాయల వెంకట రెడ్డి,

చొక్కాకుల వెంకటరావు, మధుసూదన్, సీతరాజు సుధాకర్, బొడ్డేటిప్రసాద్, శ్రీధర్, ద్రోణం రాజు శ్రీ వాస్తవ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధిత ప్రజలకు నిత్యావసరాలు అందించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని వడ్డిగూడెం, చిన్న మట్టపల్లి, రామవరం, శ్రీరామగిరి మిగతా పంచాయతీల పరిధిలోని గ్రామాలకు గత మూడు రోజులుగా రాకపోకలు లేవని వారికి నిత్యావసర సరుకులు అందించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకల సాయి కృష్ణ డిమాండ్ చేశారు. ముఖ్యంగా గోదావరి నీరు మీద ఆధారపడే వాళ్ళు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని, ఒక్క బియ్యం ఇస్తే సరిపోదని మినరల్ వాటర్ అందించాలని, ముందు జాగ్రత్తగా ఆయా గ్రామాలకు కిరోసిన్ సప్లై చేయాలని, అన్ని సౌకర్యాలు తక్షణమే కల్పించాలని ముఖ్యంగా వైద్యులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వడ్డిగూడెంలో వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ రేషన్ బియ్యం ఇవ్వాలని బండి వద్ద డీలర్లతో మాట్లాడారు. అలాగే గోదావరి,శబరి నదులు పెరుగుతూ తగ్గుతూ ఉండడం వలన పనులు లేక ప్రజలు ఆర్థికంగా

నష్టపోతున్నారని వారికి 10,000 రూపాయలు చొప్పున వెంటనే ఆర్థిక సాయం అందించాలని, అలాగే ప్రతి సంవత్సరం ఈ బాధలు పడలేకపోతున్నామని మండలం లోని అన్ని ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించి అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరగా పునరావాస కాలనీలకు తరలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు గూటాల సమ్మరాజు, పవన్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోద్రెజ్ క్యాపిటల్ ఎంఎస్ఎంఈలకు రుణాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గోద్రెజ్ గ్రూప్ యొక్క ఆర్థిక సేవల విభాగం అయిన గోద్రెజ్ క్యాపిటల్, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అన్‌సెక్యూర్డ్ బిజినెస్ లోన్‌లను అందించనున్నట్లు ప్రకటించింది. ఈ వ్యాపారాలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తిస్తూ, గోద్రెజ్ క్యాపిటల్ వినూత్నమైన మరియు సౌకర్యవంతమైన రీపేమెంట్ అవకాశాలను అందించడం ద్వారా నగదు ప్రవాహ నిర్వహణ యొక్క వారి ప్రత్యేక అవసరాలను తీర్చే ఫైనాన్సింగ్ ఎంపికలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పూర్తి డిజిటలైజ్డ్ ప్రాసెస్, వేగవంతంగా మంజూరు చేయటం మరియు రుణాలను అందించటం, 60 నెలల వరకు చెల్లించే అవకాశం, సకాలంలో తిరిగి చెల్లింపులపై పరిశ్రమలో మొట్ట మొదటి రివార్డ్ ప్రోగ్రామ్‌తో సహా అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది. గోద్రెజ్ క్యాపిటల్ ముంబై, బెంగుళూరు, ఢిల్లీ- ఎన్ సీ ఆర్, పూణె, అహ్మదాబాద్, సూరత్, ఇండోర్, చెన్నై, హైదరాబాద్, జైపూర్, చండీగఢ్, అల్వార్, ఔరంగాబాద్, బరోడా, కోయంబత్తూర్, జలంధర్, జోధ్‌పూర్, కాంచీపురం, మంగళూరు, సేలం, లూథియానా, మైసూర్, నాగ్‌పూర్, నాసిక్, రాజ్‌కోట్, ఉదయ్‌పూర్, వాపి, విజయవాడ, రంగారెడ్డి, విశాఖపట్నం మరియు థానే అంతటా ఈ వ్యాపార రుణాలను అందిస్తోంది. 31 కీలక మార్కెట్‌లలో వ్యాపార రుణాలను అందిస్తున్నామని గోద్రెజ్ క్యాపిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మనీష్ షా అన్నారు.

జల దిగ్బంధంలో ఐదు గ్రామపంచాయతీలు

విశాలాంధ్ర - చింతూరు: గత వారం రోజుల నుండి జోరున కురుస్తున్న వర్షాలకు శబరి గోదావరి నదులు పొంగి ప్రవహించడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గోదావరి నది ప్రభావంతో శబరి నది పోటు గురవటంతో చింతూరు మండలంలోని ముకునురు, ఎజి. కొడెరు, పెద్ద సీతనపల్లి, కుమ్మూర్ నాలుగు గ్రామ పంచాయతీలు, విఆర్ పురం మండలంలోని కుందులూరు గ్రామపంచాయతీలో మొత్తం 20 గ్రామాలకు చింతూరు మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండీఓ వెంకటరత్నం, తహశీల్దార్ కారం సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవయ్య, వీఆర్వోలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు పగలు రాత్రి వరద

పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేస్తూ అప్రమత్తంగా తమ విధి నిర్వహణ సాగిస్తున్నారు. ఐటీడీఏ పీవో సూరజ్ గనేరో చింతూరులో మకాం ఉండి వరద పరిస్థితులను సమీక్షిస్తున్నారు. గత రాత్రి ఆకస్మికంగా చింతూరులోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ నిర్వహించారు.

మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: గత 80 రోజులుగా మణిపూర్ లో మారణకాండ జరుగుతున్నాయి. ఈ అల్లర్లులో భాగంగా ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించటాన్ని ఖండిస్తూ సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు తులసిరామ్, ఐద్వా కార్యదర్శి కుమారి లు మాట్లాడుతూ మణిపూర్ లో అల్లర్లు రోజురోజుకీ పెరుగుతూ ఉంటే స్పందించాల్సిన ప్రధానమంత్రి స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని వారు ఖండించారు. మహిళల్ని వివస్త్రలను చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతుల మధ్య అనైక్యత నెలకొన్నప్పుడు ప్రభుత్వం దాని పట్ల నిబద్ధతతో వ్యవహరించి సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఆ సమస్యను పెద్దదిగా చేయటం, జరుగుతున్న విషయాన్ని పట్టించుకోకుండా వదిలేయడం, తద్వారా మణిపూర్ లోని ప్రజలకి ముఖ్యంగా మహిళలకి రక్షణ లేకుండా పోయింది. శాంతిభద్రతలు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మణిపూర్ పర్యటన తరువాత అల్లర్లు మరింత పెరిగాయి. మహిళలను వేధించటం హింసించడం మహిళల్ని ఒక ఆయుధంగా చేసుకోవడం అనే అనేక రకాల చెదురుమధురు సంఘటనలు మనిపూర్ లో జరుగుతున్నప్పటికీ సామాజిక మాధ్యమాల్లో మనకి వచ్చిన అంశాలు కేవలం చిన్న ఉదాహరణ మాత్రమే అని వారన్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్కడ మహిళలు హింసించబడుతుంటే నా చెల్లెలు అక్కలు అన్న మోడీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. మణిపూర్లో హింసకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి అని వారన్నారు.

జగనన్న సురక్షను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమాలను విజయవంతం చేయాలని స్థానిక ఎంపిడివో ఆశాజ్యోతి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మండలంలో 22 సచివాలయాలకు గాను ఇప్పటికీ 20 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలను పూర్తి చేసుకోవడం జరిగిందని, మిగిలి ఉన్న చింతపల్లి 1, 3 సచివాలయాలకు సంబంధించి స్థానిక పంచాయతీ కేంద్రం వద్ద నేడు (సోమవారం) ఈ కార్యక్రమం సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించ నున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

హాజరు కానున్నారని, ఎంపీపీ, జెడ్పీటీసీ సహా మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, రెండు సచివాలయాల పరిధి లోని ప్రజలు, ధృవీకరణ పత్రాలు పొందేందుకు అర్హులైన లబ్దిదారులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

మారుమూల ప్రాంతాల్లో కాంతిలాల్ దండే సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని మారుమూల ప్రాంతాల్లో గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. ఎస్.సి.ఎ నిధులు రూ.2.20కోట్లతో నిర్మిస్తున్న కిల్లంకోట వంతెన, బొయితిలి నుండి కోడి మామిడి వరకు ఉపాధి హామీ నిధులు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులు పరిశీలించారు. ఎస్.సి.ఎలో మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. రూ.రెండు కోట్లతో నిర్మించిన ఏపీఆర్ఎస్ అదనపు పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఈఎన్‌సి ఎస్.శ్రీనివాస్, ఐటీడీఏ ఏపీవోలు వివిఎస్ ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్‌ఎం రాజు, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, వంశీ, డీఈ అనుదీప్, ఏఈ దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఎటపాక: గన్నవరం సచివాలయం పరిధిలోని గన్నవరం మెయిన్ రోడ్‌లోని బస్ స్టాండ్ వద్ద (ముంపు గ్రామంలో) వైద్య శిబిరం జోనల్ అధికారి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు సమయంలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని, గోదావరి పెరిగే అవకాశం ఉన్నందున అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆది లక్ష్మి, సెక్రటరీ మణికంఠ, వార్డ్ మెంబర్ బొల్లి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర - దేవీపట్నం: రంపచోడవరం శివారు ఇర్లపల్లి గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవీపట్నం మండలం కొక్కెర గూడెం గ్రామానికి చెందిన గొర్రె ప్రవీణ్ అక్కడక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ ప్రభాకర్ ఇరువురు ఆదివారం ఉదయం స్వగ్రామం కొక్కెరగూడెం నుండి రంపచోడవరం బయలుదేరి వెళుతున్నారు. అతి వేగంగా వస్తున్న ఇరు బైక్‌లు ఒకదానికొకటి ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగింది. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనతో స్వగ్రామం కొక్కెర గూడెంలో విషాద ఛాయలు అలుముకన్నాయి. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. రంపచోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినిగం చేసుకోవాలని మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు కోరారు. ఆదివారం మాడుగుల మండలం కేజే.పురం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్లు నమోదుతో పాటు జాబితాలో ఉన్న ఓటర్లు తమ చిరునామా, ఇతర వివరాలు సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్ల తనిఖీ సక్రమంగా జరిగే విధంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సిరిగిందలపాడులో వైద్య శిబిరం

విశాలాంధ్ర - దేవీపట్నం: రంపచోడవరం శివారు సిరిగిందలపాడులో శ్రీ రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమండ్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉచిత వైద్య శిభిరంలో సుమారు 200మంది వైద్య సేవలు పొందినట్టు శ్రీ రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో డా. తలారి వెంకట సుబ్బారావు, డా.రాయుడు శ్రీనివాస్, డా. ఎస్.సంపత్ కుమార్ పాల్గొని వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అవసరం అయిన 68 మందికి రక్తపరీక్షలు, ఇద్దరికి ఇసిజిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమొను శ్రీనివాస్, వలంటీర్ గాదిరాజు వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

28 నుంచి మావోయిస్టు అమరుల వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నుంచి విప్లవోద్యమంలో మరణించిన మావోయిస్టుల స్మారకార్థం ఆగస్టు 3 వరకు అమరుల సంస్మరణ సభలు జరుపుతున్నట్టు ఆ కమిటీ కార్యదర్శి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.దేశవ్యాపితంగా గత సంవత్సర కాలంలో 99 మంది వివిధ స్థాయిలకు చెందిన పార్టీ, పీఎల్‌ఏ, విప్లవ ప్రజా కమిటీల, ప్రజా నిర్మాణాల నాయకులు, కార్యకర్తలు ఎన్ అనారోగ్యాలు, వృద్ధాప్యం కారణంగా అమరులయ్యారని, కౌంటర్, బూటకపు ఎన్ కౌంటర్, ప్రమాదాలు మరణించారని వారిని స్మరించుకుంటూ గ్రామ గ్రామాన సభలు నిర్వహిస్తామని చెప్పారు. అనారోగ్యం కారణంగా మృతి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ కటకం సుదర్శన్, ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రకమిటీ స్థాయి సభ్యుడు ఎన్‌ఎస్‌ఎస్ మూర్తి, ఏఓబీలో ఈ సంవత్సర కాలంలో మృతి చెందిన కొవాసి సుంద్రి, మంగో ఉమేష్ (గుమేర్) స్మారక పోస్టర్లను విడుదల చేశారు. భారతదేశంలో విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించిన 5 ఏళ్ళ వ్యూహాత్మక 'సమాధాన్' దాడికి వ్యతిరేకంగా దేశవ్యాపితంగా మావోయిస్టులు పార్టీ పోరాడుతున్నట్టు చెప్పారు. 2024 పార్లమెంటు ఎన్నికలలోపు మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో 2022 అక్టోబర్లో 'సూరజ్కుండ'లో మరో వ్యూహాత్మక పథకాన్ని రూపొందించారని, దీంతో మావోయిస్టులతో పాటు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు రాజ్య స్థాపనకు అడ్డంకిగా ఉన్న దేశ ప్రజలందరిపైన యుద్ధాన్ని ప్రకటించి అమలు చేస్తున్నారన్నారు. కేంద్రంలోని ఆర్‌ఎస్‌ఎస్ -బీజేపీ ప్రభుత్వం సామ్రాజ్యవాదానికి అత్యంత విశ్వసనీయమైన సేవలందిస్తూ, ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరిస్తూ వాటిని బహుళజాతి కార్పొరేట్ సంస్థలకూ, ఆదానీ, అంబానీ లాంటి దళారీ నిరంకుశ పెట్టుబడి దారులకు అమ్మి వేస్తుంది అన్నారు.'ఒకేదేశం', 'ఒకే మతం' అనే లక్ష్యాన్ని సాధించడానికి 'ఉమ్మడి పౌరస్మృతి'ని పార్లమెంటులో చట్టంగా తేవాలని చూస్తున్నారని, ఒడిశాలోని నవీన్, ఏపీలోని జగన్ ప్రభుత్వాలు కేంద్ర విధానాలను అమలు చేస్తూ విప్లవోద్యమంపై పోరాడే ప్రజలపై, ప్రశ్నించే గొంతులపై, లౌకికవాదులపై, మత మైనార్టీలపై ఉపా, రాజద్రోహనేరం లాంటి నల్ల చట్టాలను మోపి జైళ్ళల్లో నిర్బంధిస్తున్నాయని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజల సహకారంతో గత 4 దశాబ్దాలుగా ఏఓబీ విప్లవోద్యమం ఎన్నో విప్లవ ప్రతీఘాతుక దాడులను ఎదుర్కొంటూ వాటిని ప్రతిఘటించి విఫలం చేస్తూ ఎన్నో గొప్ప విజయాలను నమోదు చేస్తూ వస్తుందన్నారు. ఈ క్రమంలోనే తాత్కాలికంగా వెనుకంజలో ఉన్న ఏఓబీ జోన్ విప్లవోద్యమాన్ని పరిస్థితులకనుగుణంగా గెరిల్లా యుద్ధ నియమాలనూ, ప్రజాయుద్ధ ఎత్తుగడలను అభివృద్ధి చేసి అమలు చేస్తామని పిలుపునిచ్చారు. మావోయిస్టు అమరుల త్యాగాలకు నిజమైన నివాళి గా 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు నిర్వహించనున్న మావోయిస్టు అమరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహిళలను తీవ్రంగా అవమానిస్తున్న పార్టీ వైసిపి అని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి అన్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళల పట్ల వివక్షత చూపిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మహిళలు నిరసన తెలియజేస్తే వైసిపి మహిళా నేతలే మహిళలను హేళన చేసి మాట్లాడనందుకు ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి సారథ్యంలో వినూత్న నిరసన తెలియజేశారు. వైసిపి నేతల మాస్క్ లతో మెడలో మద్యం సీసాలు కొబ్బరి చిప్పలు వేసి సన్మానించి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా అనంత లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చింది టిడిపి డ్వాక్రా మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది చంద్రబాబు అటువంటి టిడిపిని డర్టీ పార్టీగా పేర్కొనడం ఎంతవరకు సమంజసమని అన్నారు అంబటి అవంతి గోరంట్ల లాంటి కామాంధులు బూతులు మాట్లాడి మాట్లాడే కొడాలి నాని అనిల్ యాదవ్ పేర్ని నాని వల్లభనేని వంశీ లు ఉన్న డర్టీ పార్టీ వైసిపి అని అన్నారు దళిత నేత వంగలపూడి అనితను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎక్కడ మహిళలు ఏడుస్తారో అక్కడ వైసిపి పాలన ఉంటుందని అన్నారు తల్లిని ప్లీనరీ సాక్షిగా వెల్లగొట్టాడు ఎవరైనా పార్టీ అభివృద్ధికి ప్లీనరీ పెడతారు కానీ జగన్ రెడ్డి తల్లిని పార్టీ నుండి బయటికి పంపడానికి ప్లీనరీ పెట్టారని అన్నారు చెల్లికి నేనున్నానని రాఖీ కట్టించుకుంటారు కానీ ఇక్కడ జగన్ చెల్లిని తరిమేశాడు పైగా అక్క చెల్లెమ్మలు అంటాడు కౌరవులు భారతంలో వంద మంది అయితే మన రాష్ట్రంలో కౌరవులు 151 మంది అని ఎద్దేవా చేశారు. మహిళకు ఆస్తి హక్కు ఎవ్వరు ఇచ్చారో తెలుసా ఎన్టీఆర్ మహిళలకు డ్వాక్రా పెట్టిందో ఎవరో మీకు తెలుసా అని ప్రశ్నించారు ఎంతో మంది మహిళలకు రాజకీయంగా సామాజికంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. వైసిపి అంటే చీటింగ్ పార్టీ కామాంధుల పార్టీ ఏదయినా ఉంది అంటే అది వైసిపియే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత తెలుగు మహిళ నాయకులు రామలక్ష్మి ప్రమీల రావు బి రమాదేవి వేణు కుమారి పి.సునీత రాంబాయి యస్ ఉమ యమ్ లక్ష్మి దేవి అనసూయ దేవి పి.వెంకట రత్నం పి.పుష్ప పి.జ్యోతి రాజ్య లక్ష్మి తొట శ్రీదేవి లక్ష్మి లావణ్య సౌజన్య పాల్గొన్నారు.

ఘనంగా కోయ బాల సాహిత్య కార్యక్రమం

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండల కేంద్రంలోని యస్.యం.హెచ్. హాస్టల్‌లో ఆదివారం కోయతోర్ బాట, ఆదివాసి సంక్షేమ పరిషత్‌ల ఆధ్వర్యంలో కోయ బాల సాహిత్య కార్యక్రమము నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కోయతోర్ బాట నుండి తెల్లం కృష్ణ సభలో కోయ పద్యాలు, పాటలు,సామెతలు పొడుపు, కథలుకుకూ, నేయిక్, కథ, గర్పో, పాడి అలరించారు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నుండి సోడీ మురళి మాట్లాడుతూ సాహిత్య కార్యక్రమము కోయ బాషా లిపి లేక పోయినా కోయ బాల సాహిత్య బ్రతికి చుకోవలని, ఈ ప్రయత్నమును అందరూ స్వాగతించాలని అందుకు ప్రభుత్వాలు, అధికారులు,మద్దతు ఇవ్వాలని అన్నారు .దీనివలన భవిష్యత్తులో కోయ బాల సాహిత్య ద్వారా కథలు, పద్యాలు, సామెతలు, పొడుపు కథలు చరిత్రల కోయ భాష యొక్క ఆత్మను రాబోయే తరాలకు అందించటానికి పుస్తక రూపంలో రావ దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపనిచ్చారు. అవసర మైన ప్రతి స్కూల్ లో కోయ బాషాలో ఉపాధ్యా యులను నియ మించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని కోయ బాల సాహిత్య కార్యక్రమములు ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల ఉపాధ్యాయలు కలిసి షెడ్యూల్డ్ ప్రకటిస్తామన్నారు. జాతీయ కో ఆర్డినేటర్ మడివి నెహ్రూ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళ లపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో సంస్కృతి హీనులు, భారతదేశం తల దించుకోవాలి పరిస్థితి వచ్చిందని అన్నారు, గిరిజనేతరులకు యస్ టి జాబితా కలపడంలో ఇటువంటి గొడవలకు కారణమని అన్నారు. జీఓ 3నీ 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉద్యోగాల కోసం చట్టం రూపొందించాలని అన్నారు. యూనియన్ సివిల్ కోడ్ వలన ఆదివాసి సమాజానికి నష్టం జరుగుతుందని అన్నారు షెడ్యూల్డ్ ప్రాంతాలలో వర్తింప చేయరాదనీ అన్నారు.ఈ కార్యక్రమం లో ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, మోసం సత్యనారాయణ, శీలం చిన్నబ్బి, కురసం వీరయ్య, రవి, కుర్సం వెంకటేష్, సోడి సతీష్ , మీడియం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

మణిపూర్ మహిళలకు న్యాయం జరగాలి

విశాలాంధ్ర - ఆనందపురం : సిఐటియు ఆధ్వర్యంలో వివోఏ లుభారీ ర్యాలీ, ప్రదర్శనలుమణిపూర్ మహిళలను నగ్నంగా ఊరేగించడానికి ఖండిస్తూ, దోషులను కఠినంగా శిక్షించాలని సిఐటియు అనుబంధమైన వివో ఏల సంఘం ఆధ్వర్యంలో ఆనందపురం జంక్షన్ లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు వివో ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ రూపా దేవి, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి . మణి పాల్గొని మాట్లాడుతూ దేశంలో భారతమాతలకు రక్షణ లేదని మణిపూర్ ఘటన మరోసారి నిరూపించిందన్నారు. మే 4న ఈ సంఘటన జరిగినప్పటికీ, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. రెండు రోజుల క్రితం ఈ నగ్న ఊరేగింపు వీడియో ఇంటర్నెట్లో వైరల్ అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించడం మొదలుపెట్టాయన్నారు. ఇప్పటికి ఇద్దరు దోషులను అరెస్ట్ చేశారు. ఇలాంటి దుర్మార్గమైన సంఘటనలు వందల సంఖ్యలో జరిగాయని ముఖ్యమంత్రి ప్రకటించడం తీవ్ర వేదనని కలిగిస్తోందన్నారు. మహిళల పట్ల ఇంత అకృత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు స్పందించడంలో అలసత్వం ఇంకా బాధను కలుగజేస్తోందన్నారు. ఇప్పటికైనా మణిపూర్ మహిళలకు సత్వర న్యాయం జరిగేటట్టు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆనందపురం మహిళా సమైక్య భవనం నుండి భారీ ర్యాలీ చేస్తూ ఆనందపురం కూడలి వరకు ర్యాలీ చేపట్టి మణిపూర్ ఘటన నినాదాలు చేస్తూ మానవహారం చేశారు. ఈ ప్రదర్శనకు వివో ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ రూపా దేవి, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అవర్ణ ,కుంచమ్మ, యూనియన్ నాయకులు శ్రీలక్ష్మి, పార్వతి, సంతోష్ కుమారి, శారద, శ్యామల, వివో ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సేనాపతి

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు వికలాంగుల కాలనీలో 18 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవనానికి స్థానిక కార్పొరేటర్ శానాపతి వసంత శంకర్రావు ఆది వారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డు పరిధిలో వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సేనాపతి శంకర్రావు, అవగడ్డ అప్పలనాయుడు, కిల్లి రమేష్, మేడిశెట్టి అర్జున్, మేడిశెట్టి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మారణకాండపై గిరిజనుల నిరసన

విశాలాంధ్ర - కూనవరం : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానవీయ ఘటనలను నిరసిస్తూ రేపాక గ్రామంలోని గిరిజనులు ప్లకార్డులతో నిరసన తెలియ జేశారు. సభ్య సమాజం తలదించు కునేలా జాతి ఘర్షణలు హత్యలు అత్యాచారాలతో రాష్ట్రం అట్టుడికి పోతుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎమర్జెన్సీ విధించి శాంతి భద్రతలు నెలకొల్పాల్సిన కేంద్ర ప్రభుత్వం తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రమని తమ మతాలకు సంబంధించిన జాతుల వారే మెజారిటీగా ఉన్నారనే దుర్బుద్ధితో మారణకాండను పరోక్షంగా ఉపేక్షించడం దుర్మార్గమని గిరిజనులు సంఘం నాయకులు బొర్రయ్య విమర్శించారు. విదేశీ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీని అమెరికాలో కొంత మంది మణిపూర్ సంగతేమిటని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తే సమాధానం చెప్పకుండా దాటవేశారని, దీన్నిబట్టి చూస్తే ఈ హింసకాండ అంతా ప్రధానికి ముందే తెలుసు అని ప్రపంచం గ్రహించిన విషయం బిజెపి ప్రభుత్వాలు తెలుసుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి మరీ గిరిజనులపై దారుణాలకు తెగబడుతున్న బిజెపి నశించాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారకూరు సర్పంచ్ మడకం నాగమణి గిరిజన సంఘం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకై శ్రీకారం

విశాలాంధ్ర - మల్కాపురం : మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ జీడి బాబు నేతృత్వంలో శాంతి భద్రతల పరిరక్షణకై నేరాల నివారణకు శ్రీకారం చుట్టారు ఆదివారం. ఈ ప్రాంతంలో యువతకు అవగాహన సదస్సులు భాగంగా, శ్రీహరి పురం క్రీడా మైదానం, కొండవాలు ప్రాంతాలలో యువతకు నేర రహిత ప్రాంతంగా తీర్చి దిద్దేందుకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు పాత నేరస్తులను, రౌడీషీటర్ల, కదలికలను ఆయన క్షుణ్ణంగా పరిశీలిస్తూ మనీ హెచ్చరించారు వారి వద్దకు వెళ్లి భవిష్యత్తులో ఎటువంటి అఘాయిత్యాలకు నేరాలకు పాల్పడ రాదని ఎవరైనా శాంతి భద్రతల విషయంలో విఘాతం కల్పించినట్లయితే చట్టపరమైన కఠినమైన శిక్షలు విధిస్తామని దీంతోపాటు గంజాయి మద్యం తదితర మత్తు పదార్థాలు యువత బానిస కాకూడదు అని ఇటువంటి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మల్కాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - హుకుంపేట : స్థానిక మండల సర్వసభ్య సమావేశం నేడు సోమవారం నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీడీవో వెంకటరావు ఒక ప్రకటనతో పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం మంది రంలో నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు, దాదాపుగా 28 శాఖల అధికారులు హజ రుకావాల్సి ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో ఎంపీపీ కూడా రాజబాబు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు మండలంలో వారి పని తీరుపై సమీక్ష ఉంటుందని తెలిపా రు.అలాగే మండలంలో నాయకులు తప్పకుండా హాజరుకావాలని పేర్కొ న్నారు. సమావేశం ఉదయం 10.00 గంటలకు సమావేశం ప్రారంభిస్తా మని అందురు విధిగా హాజరు కావా లని ఆయన కోరారు. మండల స్థాయిలో ఏఅధికారి రాకపోయిన వారిపై జిల్లా కలెక్టర్ కు పిర్యాధు చేస్తామని హెచ్చరించారు.

గిడుతూరులో మీనామృతం తయారీపై అవగాహన

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో ఆదివారం మీనామృతం తయారీపై అవగాహన కల్పించారు. అనంతరం దీని వల్ల ఉపయోగాలను వివరించారు. నారుమళ్లకు పొలాల్లో వేసుకోవడం వల్ల పంటలకు చీడపీడలు రాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుదర్శన్, జయమ్మ, రామలక్ష్మీ పాల్గొన్నారు.

మత్తు వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక ఏరియా ఆసుపత్రిలో మత్తు వైద్యాధికారిగా మాదేటి గౌతమ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసే మొత్తం వైద్యాధికారి బదిలీ అయి రెండు నెలలు గడుస్తుండడంతో ఖాళీగా ఉన్న ఆ స్థానంలో గౌతమ్ శనివారం బాధ్యతలు చేపట్టి విధుల్లో చేరారు. దీంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో మత్తు వైద్యాధికారి లోటు తీరింది.

కామ్రేడ్ నూనెల శ్రీనివాసరావు వర్ధంతి

విశాలాంధ్ర - మల్కాపురం : ప్రజా కవి కామ్రేడ్ నూనెల శ్రీనివాసరావు 3వ, వర్ధంతి నీ పురస్కరించుకొని స్థానిక మల్కాపురం గొల్ల వీధి వద్ద సీపీఎం పార్టీ జోన్ నాయకులు ఊరుకూటి బాబురావు మరియు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కొలువురు మాట్లాడుతూ మాట్లాడుతూ కామ్రేడ్ నూనెల శ్రీనివాసరావు విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో విధులు నిర్వహిస్తూనే సీఐటీయూ కార్యదర్శిగా, అతి తక్కువ కాలంలోనే సాధించారన్నారు.

నిర్వహణలో నిర్లక్ష్యం ...ఆదాయానికి గండి

విశాలాంధ్ర - మధురవాడ : జీవీయంసీ జోన్2 మధురవాడలో గల వనరులను సక్రమంగా నిర్వహించి వినియోగంలోకి తేవటంలో పాలక అధికార గణాల నిర్లక్ష్య కారణంగా జీవీయంసీ ఆదాయానికి గండి పడడమే గాక అవి అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. ఇందుకు సాక్ష్యంగా ఈ జోన్ లోని5వ వార్డు మారికవలస రాజీవ్ గృహకల్ప కోలనీని పేర్కొనవచ్చు.లక్షలాది రూపాయల ప్రజాధనంతో ఇక్కడ మార్కెట్ యార్డు, అన్నాకేంటీన్, కళ్యాణ మండపం, పలు సామాజిక భవనాలు నిర్మించారు. సామాజిక భవనాలను వార్డు సచివాలయాలు కోసం వాడుకోలాటం సమర్ధ నీయమే, కాని మార్కెట్ యార్డు, అన్నాకేంటీన్లను సక్రమంగా నిర్వహించిక అవి పాడుబడి, పిచ్చి మొక్కలు మొలచి మందు బాబులకు, గంజాయి బ్యాచ్కు అడ్డాగా, అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. ఇక కళ్యాణ మండపం చెత్త తరలింపు వాహనాల యార్డుగా వాడటంతో కళ్యాణ మండప ప్రాధాన్యత మసకబారింది. ఇవి జాతీయ రహదారికి ఆనుకొని, మారికవలస కోలనీ ప్రవేశం వద్దే వున్నా నిరర్థకంగా మిగిలాయి. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు తమ నిర్లక్ష్యాన్ని వీడి సరైన చర్యలు తీసుకొని వాటిని సక్రమంగా వినియోగంలోకి తేవటం ద్వారా ఇటు అసాంఘిక కార్యకలాపాలకు కట్టడి చెయ్యటంతో పాటు జీవీయంసీకి ఆదాయాన్ని సమకూర్చవచ్చు.

జిప్సా - సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేటు పాఠశాలల సంక్షేమ సంఘం (జిప్సా) సర్వసభ్య సమావేశం ఆదివారం పాతగాజువాక యశోద విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో జిప్సా అధ్యక్షులు పాలవలస భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించి పలు తీర్మాణాలు చేసారు.అందులో మారిన పాఠ్యాంశాలపై ఈ నెల 29వ తేదిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు యశోద విద్యానికేతన్ లో ప్రత్యేక శిక్షణా తరగతులు నిష్ణాతులచే నిర్వహించడం. సెప్టెంబర్ 5వ తేదీన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ తో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం.నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించడం. డిశంబర్ నెలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయు విద్యార్థులకు పరీక్షలు పై అవగాహన సదస్సు నిర్వహించడం. వీలైనంత త్వరగా గాజువాక ఎమ్మెల్యే సహాయంతో జిప్సా కు స్థలం సేకరించడం. మరియు విద్యార్థుల ఆన్లైన్ ప్రక్రియపై, పాఠశాల గుర్తింపు రెన్యువల్ , ఆర్.టి.ఈ యాక్ట్ ద్వారా జరిగే అడ్మిషన్లు , జిల్లా ఉమ్మడి పరీక్ష రుసుము తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు చేసారు. ఈ సమావేశములో జిప్సా అధ్యక్షులు పాలవలస భాస్కరరావు, కార్యదరి బి. శ్రీనివాసరావు, కోశాధికారి డి. శ్రీనివాస్, గౌరవ అక్ష్యాలు ఆర్. శోభన్ బాబు, సలహాదార్లు యమ్. జగ్గారావు, జి .జగన్, ఎ. రాము, యమ్.సత్యన్నారాయణ, బాబురావు, రమేష్ నాయుడు, కుమార్ మరియు వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ సుమారు 80 మంది హాజరైనారు.

జగనన్న సురక్ష పథకాన్ని మరికొన్ని రోజులు పొడిగించాలి

వైకాపా మైనార్టీ సెల్ అల్లూరి జిల్లా అధ్యక్షుడు నాగూర్‌బాబు

విశాలాంధ్ర - జీ.మాడుగుల : ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిన జగనన్న సురక్ష పథకాన్ని మరికొన్ని రోజులు పొడిగించినట్లయితే అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేయడంతో పాటు అందరికీ స్వాతంత్ర్య ఫలాలు అందజేసినట్లు అవుతుందని వైకాపా మైనార్టీ సెల్ అల్లూరి జిల్లా అధ్యక్షుడు షేక్ నాగూర్‌బాబు అనారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుల, మత, వర్గ, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్న ఏకైక లక్ష్యంతో పని చేసే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు గడచిన నాలుగేళ్ల వైకాపా పాలనలో అనేక ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. 90 శాతం మందికి మేలు చేసిన ఈ ప్రభుత్వం అర్హత ఉండి వివిధ కారణల చేత ప్రభుత్వ పథకాలకు దూరమైన కేవలం ఆ 10 శాతం జనాభా కు కూడా అవసరమైన ధృవీకరణ పత్రాలు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హత కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని జగనన్న సురక్ష పేరిట ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరుగుతున్న విషయం రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ఒప్పుకుంటున్న నిజమన్నారు. కానీ రాష్ట్రంలో ఇంకా చాలా చోట్ల ఈ పథకం ద్వారా ఉచితంగా అందించే 11 దృవీకరణ పత్రాలు ఏవేవో తెలియక కేవలం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు మాత్రమే దరఖాస్తు చేసుకున్న వారు చాలా మంది ఉన్నారన్నారు. దీని వలన కొంత మంది నష్టపోయే ప్రమాదం ఉందని, కనుక ఆగస్ట్ 15 వరకు ఈ పథకం ద్వారా ఉచితంగా సేవలు అందించినట్లయితే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాష్ట్రంలో ఎక్కడున్న వ్యక్తి కైనా సంపూర్ణ రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను శత శాతం అందించి స్వాతంత్ర్య ఫలాలను ప్రజలందరికీ చేరువ చేసినట్లు అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

కల్వర్టు కూలింది... రాక పోకలకు ఇబ్బంది ఏర్పడింది

లోతుగెడ్డ ఎంపీటీసీ సభ్యుడు పాంగి బాబూరావు

విశాలాంధ్ర - చింతపల్లి : లోతుగెడ్డ వంతెన నుండి చోడిరాయి, కుమ్మరి వంచుల మీదుగా వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు కూలడంతో ఈ గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని లోతుగెడ్డ ఎంపీటీసీ సభ్యుడు పాంగి. బాబురావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గడచిన మూడు రోజులుగా మన్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతుగెడ్డ వంతెన నుండి చోడిరాయి, కుమ్మరి వంచుల వెళ్లే రహదారి మార్గంలోని వంతెన (కల్వర్ట్) కూలిందని, దీనివలన ఆ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కల్వర్టుకు తక్షణమే మరమ్మత్తులు నిర్వహించి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా వినియోగంలోకి తీసుకురావాలని ఆయన కోరారు.

దారాలమ్మ ఆలయంలో పూజా ద్రవ్యాలు, తలనీలాల వేలం పాట

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ శ్రీదారాలమ్మ తల్లి దేవాలయంలో పూజా ద్రవ్యాలు, చీరలు, రవికలు, ఫొటోలు, యంత్రాలు, తాళ్ళు, తలనీలాలు అమ్ముకునే హక్కు కొరకు దారకొండ పంచాయతీ సర్పంచ్ నడిగొట్ల రాజు ఆధ్వర్యంలో దేవాలయం ఈఓ టి.సాంబశివ రావు సమక్షంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో భక్తులు అనకాపల్లి జిల్లా కశింకోట మండలానికి చెందిన కశింకోట గ్రామ వాస్తవ్యుడు సిరిపల్లి సత్యనారాయణ పూజా ద్రవ్యములు, అలాగే అమ్మవారికి భక్తులు సమర్పించుకున్న చీరలు, రవికలు విక్రయించుకోవడానికి మూడు లక్షల 54 వేలకు, అమ్మవారి దేవాలయంలో ఫోటోలు, యంత్రాలు, తాళ్ళు వేలం పాట అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం దారకొండ గ్రామానికి చెందిన మోపాడ నాగేశ్వరరావు రూ.2లక్షల54వేలకు, అలాగే అదే గ్రామానికి చెందిన గొర్లె గణేశ్వరరాజు అమ్మవారికి భక్తులు సమర్పించుకున్న తలనీలాలు తీసుకోవడానికి రూ.లక్షా వెయ్యిలకు వేలంలో పాడుకున్నారు. వేలంపాట హెచ్చుగా పాడుకున్న వారి వద్ద 50 శాతం డబ్బులు వేలంపాట వద్దే దేవాదాయ శాఖ అధికారులు కట్టించుకున్నారు. మిగతా 50 శాతం డబ్బులు మూడు నెలలలో చెల్లించాలని మొత్తం రూ.7లక్షల 90వేలకు భక్తులు పాడుకున్నారని ఈఓ సాంబశివరావు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు ఈశ్వరరావు, చంద్రతేజ, రామకృష్ణ, దారకొండ ఎంపిటిసి మాడి రామన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తి, జీకేవీధి మండల బిసిసెల్ అధ్యక్షుడు పిల్లా సత్యనారాయణ, దారకొండ పంచాయతీ మాజీ ఎంపీటీసి పోతురాజు, గోవింద్, కాంగ్రెస్ నాయకుడు పోతురాజు, మల్లుదొర, టీడీపీ నాయకుడు పోతురాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అంటేనే అభివృద్ధి : వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట : చంద్రబాబు అంటేనే అభివృద్ధి, తెలుగుదేశం పార్టీ అంటే సంక్షేమం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మహాశక్తి మేనిఫెస్టో ఇంటింటి ప్రచార కార్యక్రమం ఆదివారం మండలంలోని పాల్మాన్‌పేట నుండి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మల్లపురెడ్డి రమా కుమారి ఆధ్వర్యంలో వంగల పూడి అనిత ఇంటింటికి తిరగుతూ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేఖర్లతో, స్థానిక మహిళలతో వంగలపూడి అనిత మాట్లాడుతూ మహాశక్తి మేనిఫెస్టోలో మహిళలకు అత్యధిగ ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అందరికి ఏడాదికి రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1,500, దీపం పథకం పేరుతో ప్రతీ ఇంటికి ఏడాది ఉచితంగా 3సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చంద్రబాబు మేనిఫెస్టో ద్వారా ప్రకటించారని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం, కంకిపాటి వెంకటేశ్వరరావు, చించలపు ప్రదీప్, వంకా వెంకట రమణ, బొంది కాశీవిశ్వనాథ్, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, గారా కృష్ణప్రసాద్, పల్లా విలియంకేరి, వేములపూడి అప్పారావు, కట్టా శ్రీను, లెక్కల గోవిందు, చిరుకూరి పేరాజు, దువ్వి శ్రీనివాస్, మలిపెద్ది సతీష్, ఎం.దుర్గాప్రసాద్, పిర్ల కళ్యాణి, నేమాల కాసులు, చొక్కా శ్రీను, పిర్ల గోవిందు, శివాజి, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు వద్ద పెరుగుతున్న వరద నీటి మట్టం

విశాలాంధ్ర - దేవీపట్నం : గోదావరి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తోడు గోదావరి ఉప నదులు నుంచి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో గోదావరి నది లో వరద నీటి ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. ఆదివారం పోలవరం ప్రాజెక్టు వద్ద అత్యధికంగా వరద నీటి ని దిగువకు వదులుతున్న అత్యధికంగా వచ్చి చేరడంతో నిండుకుండలా మారింది. దీంతో దేవీ పట్నం ముంపు గ్రామాల్లో జనవాస ప్రాంతాలన్నీ ఖాళీ చేసినప్పటికీ కొండమొదలు పంచాయితీ తాళ్ళూరు గ్రామంలో సుమారు యాభై కుటుంబాలు ఇంకా గ్రామాన్ని ఖాళీ చేయక పోవటంతో ఇంకా వరద ముంపుకు చేరువ లో ఉన్నారు. ప్రాజెక్టు సమీపంలో వున్న మాతృశ్రీ గండి పోశమ్మ గుడి వద్ద వరద నీటి మట్టం గోపురంను తాకుతూ ప్రవహిస్తోంది.

పోలీస్ ఆంక్షలు..: గోదావరి నదిలో వరద నీటి మట్టం అంతకంతకూ పెరగటంతో రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్ళి సిఐ సురేష్ బాబు ఎస్ఐ నాగార్జునతో కలిసి గోదావరి నది తీవ్రత ను పోశమ్మ గండి వద్ద పరిశీ లించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ గోదావరి వరద నీటి మట్టం తగ్గే వరకు భక్తులెవరు అమ్మవారి ఆలయం కు రావొద్దని జాలర్లు ఎవ్వరూ గోదావరి లో చేపలు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇందు కోసం గోదావరి తీరంలో పోశమ్మ గండి దండంగి చిన రమణయ్యపేటల వద్ద పోలీసు పికెటింగ్ లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

జగనన్న సురక్ష పథకాన్ని ఆగస్ట్ 15 వరకు పొడిగించాలి

మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్‌వల్లి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిన జగనన్న సురక్ష పథకాన్ని ఆగస్టు15 వరకు పొడిగించిన ట్లయితే అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేయడంతో పాటు అందరికీ స్వాతంత్ర్య ఫలాలు అందజేసినట్లు అవుతుందని వైకాపా చింతపల్లి మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి అనారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుల, మత, వర్గ, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్న ఏకైక లక్ష్యంతో పని చేసే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు గడచిన నాలుగేళ్ల వైకాపా పాలనలో అనేక ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. 90శాతం మంది కి మేలు చేసిన ఈ ప్రభుత్వం అర్హత ఉండి వివిధ కారణల చేత ప్రభుత్వ పథకాలకు దూరమైన కేవలం ఆ 10 శాతం జనాభా కు కూడా అవసరమైన ధృవీకరణ పత్రాలు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హత కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని జగనన్న సురక్ష పేరిట ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరుగుతున్న విషయం రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ఒప్పుకుంటున్న నిజమన్నారు. కానీ రాష్ట్రంలో ఇంకా చాలా చోట్ల ఈ పథకం ద్వారా ఉచితంగా అందించే 11 దృవీకరణ పత్రాలు ఏవేవో తెలియక కేవలం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు మాత్రమే దరఖాస్తు చేసుకున్న వారు చాలా మంది ఉన్నారన్నారు. దీని వలన కొంత మంది నష్టపోయే ప్రమాదం ఉందని, కనుక ఆగస్ట్ 15 వరకు ఈ పథకం ద్వారా ఉచితంగా సేవలు అందించినట్లయితే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాష్ట్రంలో ఎక్కడున్న వ్యక్తి కైనా సంపూర్ణ రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను శత శాతం అందించి స్వాతంత్ర్య ఫలాలను ప్రజలందరికీ చేరువ చేసినట్లు అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.